# 66

# భయం గుప్పిట్లో నగరం

> ఎర్రగా వున్న నీ పెదాలు కొరకాలని పిస్తోంది... అన్నాడతను. ఉగ్రురాలయిన ఆమె అతని చెంప మీద ఈడ్చి కొట్టింది... కారాపి కత్తి తీశాడతను...

*1978 ఆగస్ట్ 26వ తేదీ...* సమయం సాయంత్రం 7 గంటలు.

న్యూఢిల్లీలో గోల్ పోస్టాఫీస్ దగ్గరలోని జీసస్ అండ్ మేరీ స్కూల్ బస్‌స్టాప్...

టీనేజ్‌లో ఉన్న ఒక అమ్మాయి, అబ్బాయి లిఫ్ట్ కోసం రోడ్డు మీద వెళుతున్న కార్లకు సైగ చేస్తున్నారు. వాళ్ళిద్దరూ అక్కా తమ్ముళ్ళు. అక్కకు పదిహేడేళ్ళ వయసుంటే, తమ్ముడికి పదిహేను సంవత్సరాలుంటాయి. ఆలిండియా రేడియోలో వారి 'యువవాణి' ప్రోగ్రాం రికార్డింగ్ ఉంది. ఏ కారూ వాళ్ళను పట్టించుకోవటం లేదు.

"టైమయిపోతున్నదక్కా! బస్సులు కూడా రావటం లేదు" విసుగ్గా వాచీ చూసుకుంటూ అన్నాడబ్బాయి... ఇంతలో దూరంగా ఏదో కారు వస్తూ కనిపించింది. అక్కా తమ్ముళ్ళు డెస్పరేట్‌గా ఆపమంటూ చేతులూపసాగారు. కారు వాళ్ళను సమీపించి ఆగిపోయింది. కారులో డ్రైవరు కాక వెనక సీట్లో మరో వ్యక్తి ఉన్నాడు.

"గెటిన్" డోర్ తెరిచాడు వెనక సీట్లో వ్యక్తి.

అక్కా తమ్ముళ్ళిద్దరూ సందేహించకుండా వెనక సీట్లో కూర్చున్నారు.

"మమ్మల్ని ఆలిండియా రేడియో దగ్గర డ్రాప్ చెయ్యండి" అమ్మాయి కంఠం ఎంతో స్వీట్‌గా ఉంది. డ్రైవింగ్ సీట్లోని వ్యక్తి ఆ మాటలు పట్టించుకోనట్లు నిర్లక్ష్యంగా కారు పోనివ్వసాగాడు. కొద్ది నిముషాల తరువాత వేరే రూట్‌లో కారు పోతున్నట్లుగా అక్కా తమ్ముళ్ళు గ్రహించారు.

"ఇదేంటి? మేము వెళ్ళాల్సింది అశోకా రోడ్‌గుండా. ఇటు పోనిస్తున్నారేంటి?" కోపంగా అడిగిందామ్మాయి.

"రిలాక్స్ బేబీ! రిలాక్స్... మీరెక్కడికెళ్ళాలో మాకు బాగా తెలుసు" వెకిలిగా నవ్వుతూ ఆ అమ్మాయి తొడమీద చెయ్యేసి నొక్కాడు పక్కనున్న వ్యక్తి.

తోకతొక్కిన తాచులా మారిందామ్మాయి. "ఇడియట్... చెయ్యి తియ్యరా!" ఈడ్చి శక్తికొద్దీ చెంపమీద కొట్టబోయింది. ఒడుపుగా ఆ చెయ్యిని పట్టుకున్నాడా వ్యక్తి.

"కోపంలో కూడ నీ ముఖం ఎంత ముద్దొస్తుందో! ఆ గుండ్రటి పెదవులను ఒక్కసారి కొరకాలనిపిస్తున్నది" ఆవేశంతో ఆ

## CRIME STORY

అమ్మాయిని గట్టిగా పట్టుకొని మీదికి ఒరగపొయాడు. అప్పటికే, విస్ఫులింగాల్లా మెరుస్తున్న కళ్ళతో సీట్లోంచి లేచిన ఆ అబ్బాయి, మెరుపువేగంతో ఆ వ్యక్తి జుట్టుపట్టుకుని తలను ముందు సీటుకేసి కొట్టాడు.

ఆ దెబ్బకు కళ్ళ ముందు మెరుపులు మెరిసినట్లనిపించింది. కొద్ది క్షణాలు ఏం జరిగిందో అర్థం కాలేదా వ్యక్తికి. ఊహించని ఈ పరిణామానికి డ్రైవర్ కంగారుపడి తేరుకునే సరికి కారు ఫుట్‌పాత్‌ను ధన్‌మంటూ గుద్దేసింది. అయితే వెనక సీటులోని వ్యక్తి వెంటనే తేరుకున్నాడు. అప్రయత్నంగా అతడి చెయ్యి తల మీదకు వెళ్ళింది. ఎర్రని, చిక్కటి రక్తం జిగురుగా వేలివేళ్ళకు అంటింది. కోపంతో పిచ్చివాడైపోయ్యాడు. అప్పటికే అక్కా తమ్ముళ్ళు డోర్ తీసే ప్రయత్నంలో ఉన్నారు. డ్రైవింగ్ సీట్లోని వ్యక్తి ఆ ప్రయత్నం కొనసాగకుండా అడ్డుపడుతున్నాడు. వాళ్ళు తప్పించుకుంటే ఏం జరుగుతుందో అతడికి బాగా తెలుసు. అక్కడంతా నిర్జనంగా ఉండటంతో ఇంత గొడవ జరుగుతున్నా కారు దగ్గరికి ఎవరూ రాలేదు. సడన్‌గా వెనక సీట్లోని వ్యక్తి చేతిలో ఒక కత్తి మెరిసింది. ప్రమాదాన్ని గుర్తించి, ఆ అమ్మాయి రియాక్టయే లోపల, కత్తి ఆమె వైపుకు విసురుగా దూసుకు వచ్చింది. నిస్సహాయంగా రెండు చేతులూ అడ్డుపెట్టుకుంది. ఆమె సుకుమారమైన చేతులు నిర్దాక్షిణ్యంగా చీల్చేసిందా కత్తి. రక్తం ఫౌంటెన్‌లా పైకి వచ్చింది. బాధతో కెవ్వున అరిచిందామ్మాయి. చటుక్కున ఆ అమ్మాయి నోరునొక్కి మరో పోటు పొడిచాడు. శంఖం లాంటి ఆమె మెడలో దిగిన కత్తి పోటుకు వేడి రక్తం బుసబుస పొంగి అతడి చేతులు తడిసి పొయ్యాయి. ఆ రక్తాన్ని చూసి ఎంతో థ్రిల్లింగ్‌గా ఫీలయ్యాడతడు. ఉన్మాదిలా మరో రెండు మూడు సార్లు పొడిచాడు. అబ్బాయి అడ్డుపడకుండా, డ్రైవర్ అతడితో పోరాడుతున్నాడు. తోటకూర కాడలా నిర్జీవమైన ఆ అమ్మాయి శరీరం సీటుమీదకు వాలిపోయింది. ఆలస్యం చెయ్యకుండా ఆ వ్యక్తి అబ్బాయి మీదకు కత్తితో దాడిచేసాడు. బాక్సింగ్‌లో అనుభవం ఉండటంతో ఆ కుర్రాడు అంత తేలిగ్గా లొంగలేదు. అతడి మూలంగా తలమీద తగిలిన గాయం భగ్గుమంటున్నది. రెచ్చిపోయిన పిచ్చికుక్కలా మారిన ఆ వ్యక్తి కసిగా అందిన చోటల్లా ఆ కుర్రవాడిని పొడవసాగాడు. కారంతా రక్తపు మరకలతో నిండిపోయింది. కుర్రవాడిలో క్రమంగా ప్రతిఘటించే శక్తి క్షీణించసాగింది. చేతులు నొప్పులుపుట్టే దాక అతడ్ని పొడిచాడు. ఆ అబ్బాయి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

హంతకులిద్దరి ముఖాల్లో ఎంతో రిలీఫ్.

"ఇంత టెన్షన్ ఎప్పుడూ పడలేదు. తొందరగా ఈ శవాలను వదిలించుకొని కారు కడిగించాలి."

డ్రైవర్ తలూపి కారు స్టార్టు వేసాడు.

• • •

ఆర్మీకి చెందిన వాడిలా కనిపిస్తున్న ఒక వ్యక్తి హడావిడిగా పోలీస్ స్టేషన్‌లో ప్రవేశించాడు.

మహాది హనుమంతరాయుడు

అతడి మొహం ఆందోళనతో పాలిపోయి ఉంది.

"ఇన్‌స్పెక్టర్! మా అమ్మాయి, అబ్బాయి నిన్నటి నుండి కనిపించటం లేదు."

ఇన్స్‌పెక్టర్ వచ్చిన వ్యక్తి వంక పరీక్షగా చూశాడు. ఎవరో పెద్ద ఆఫీసర్‌లా కనిపిస్తున్నాడా వ్యక్తి.

"దయచేసి స్థిమితంగా కూర్చొని వివరాలు చెప్పండి."

"నా పేరు యం.యం. చోప్రా. ఇండియన్ నేవీలో కెప్టెన్‌గా పనిచేస్తున్నాను. మేము 'ధీలాక్వాన్' దగ్గర ఆఫీసర్స్ కాలనీలో ఉంటున్నాం. మా అమ్మాయి గీతకు పదిహేడు సంవత్సరాలుంటాయి. జీసస్ అండ్ మేరీ కాన్వెంటులో చదువుతున్నది. మా అబ్బాయి సంజయ్‌కు పదిహేను సంవత్సరాలుంటాయి. మోడరన్ స్కూల్లో చదువుతున్నాడు. ఆలిండియా రేడియోలో రికార్డింగ్ కని చెప్పి వెళ్ళారు. తరువాత వాళ్ళను పికప్ చేసుకోవటానికి వెళితే వాళ్ళసలు రికార్డింగ్‌కే రాలేదని రేడియో స్టేషన్‌లో చెప్పారు. పరిచయస్తులందరి దగ్గరా ఎంక్వయిరీ చేసి మీ దగ్గరకు వస్తున్నాను" మొహం మీది చెమటను తుడుచుకుంటూ దీర్ఘంగా నిశ్వసించాడు చోప్రా.

వచ్చిన వ్యక్తి వి.ఐ.పి. కావటంతో పిల్లల కోసం అన్వేషణ వెంటనే మొదలైంది. పోలీసు కమీషనర్ శ్రీ జె.యన్. చతుర్వేది వాళ్ళ జాడ తెలిపినవారికి రెండువేల రూపాయల బహుమతి



## సెక్సులో తప్పేముంది?

సెక్సీగా కనిపిస్తే తప్పేముంది? సెక్సీగా కనిపించడం, సెక్స్ అప్పీల్‌లో అందరినీ ఆకర్షించడం కూడా ఒక కళ. ఇది అందరికీ రాదు. ఈ కళ వున్న వారిని చూసి లేనివారు అసూయపడతారు. విమర్శిస్తారు. అంతే? అంటోంది సెక్స్‌బాంబ్‌గా పేరు తెచ్చుకుంటున్న షీబా.

ప్రకటించాడు. కాని, విన్నాభిన్నం అయిన వారి శవాలను మరునాడే చూస్తానని అతడా సమయంలో ఊహించలేదు.

ఆగస్టు *29, 1978.*

సమయం మధ్యాహ్నం *2.30* పి.యం. ఒక పల్లెటూరు వ్యక్తి తప్పిపోయిన పశువుల కోసం రిడ్జ్ రోడ్ ఎగువన వెతుకుతున్నాడు. అకస్మాత్తుగా కనిపించిన ఒక దృశ్యానికి భయంతో అతడు వెర్రి కేక వెయ్యబోయాడు. నోట మాటరాక కాళ్ళకింద నేల కదులుతున్నట్లనిపించింది. అతడి కెదురుగా కొద్ది దూరంలో రెండు శవాలు పడి వున్నాయి. ఒకటి అమ్మాయిది, మరొకటి అబ్బాయిది. వాళ్ళిద్దరూ అంత దారుణంగా చంపబడ్డారు. పశువుల సంగతి మర్చిపోయి దూరంగా నిలబడి ఉన్న హెడ్ కానిస్టేబుల్ రోహతా సింగ్ దగ్గరకు పరిగెత్తాడు. కొద్ది నిముషాల్లోనే పోలీసు కంట్రోల్ రూముకు వార్త చేరింది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి, ఆ ప్రాంతానికి చేరుకొని శవాలను గుర్తించారు. గీత శరీరం ఒక గుంటలో పడి ఉండగా, సంజయ్ దేహం దగ్గర్లో ఉన్న పొదల్లో కనిపించింది. గీత శరీరం మీద దుస్తులు చాలా చోట్ల చినిగిపోయి, హంతకులతో బాగా పెనుగులాడిన గుర్తులు కనిపిస్తున్నాయి. ఆమె చేతుల మీద, మెడమీద ఐదు కత్తిపోట్లున్నాయి. సంజయ్ శరీరంమీద రెండు డజన్లకు పైగా కత్తి గాయాలున్నాయి. అక్కడ కారుటైర్ల గుర్తులతో పాటు, శవాల సమీపంలోని గడ్డి నెత్తురుతో ఎండిపోయి ఉంది. తన పిల్లల దయనీయమైన పరిస్థితి చూసి చోప్రా కళ్ళు అశ్రువులతో వర్షించాయి. సంజయ్ జేబులోని డబ్బు, గీత వేలికున్న ఉంగరం అలాగే ఉండటంతో, డబ్బుకోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావించారు. ఈ వార్త తెలియటంతో ఢిల్లీ నగరం భయంతో కంపించిపోయింది. మరునాడు అన్ని దినపత్రికలూ ఈ ఘోరమైన హత్యల గురించిన వివరాలు పతాక శీర్షికలతో ప్రకటించాయి. ఈ హత్యలకు మూల కారణాన్ని నిర్ధారించటానికి పోలీసులు అన్ని కోణాల నుండి పరిశోధించసాగారు. కొంతమంది పోలీసు అధికారులు— గీతకు, సంజయ్‌కు లిఫ్ట్ ఇచ్చిన వాళ్ళు గీతను మానభంగం చెయ్యటానికి ప్రయత్నించి ఉండవచ్చునని, వాళ్ళు ఎదురు తిరగటంతో హత్యకు గురి అయ్యారని భావించారు. మరి కొంత మంది అధికారులు, ఇవి ముందుగానే ప్లాను వేసుకొని పకడ్బందీగా జరపబడిన హత్యలని, వీటికి కారణం మరేదో ఉండొచ్చని అభిప్రాయ పడ్డారు.

మరునాడు మోడరన్ స్కూలు విద్యార్థులందరూ బోట్‌క్లబ్ దగ్గర సమావేశమై సంజయ్ మృతికి మౌనం పాటించి, రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. హంతకుల వేటలో పోలీసుల అసమర్థతపట్ల పార్లమెం




99

# 66

టులో సభ్యులు ప్రశ్నించారు. అప్పటి ప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ డ్యూటీని నిర్లక్ష్యం వేసిన ఏ పోలీసు ఆఫీసర్‌ను ప్రభుత్వం క్షమించదని ప్రకటించారు. కెప్టెన్ చోప్రా ఢిల్లీకి వచ్చే ముందు బొంబేలో పనిచేసారు. అక్కడ ఆయన ఒక కోర్టు మార్షల్ కేసులో అటార్నీకి సహాయకుడిగా పనిచెయ్యటం వల్ల కొంతమంది ఆయన మీద పగబట్టి ఉండవచ్చునని, ఈ హత్యల వెనక ఏదైనా బొంబే గాంగ్ వుండి వుండవచ్చునని ప్రధానమంత్రి అనుమానాలు వ్యక్తం చేసారు.

త్వరలోనే పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చేసారు. బొంబాయికి చెందిన 'బిల్లా' అలియాస్ 'జస్బీర్ సింగ్' చోప్రా పిల్లలను అపహరించి హత్యచేసాడని వారు ప్రకటించారు. అప్పటికి 'బిల్లా' మీద ఐదు హత్యలు, రెండు అపహరణలు, ఎన్నో మానభంగం కేసులున్నాయి. గత కొద్ది మాసాల్లో ఇతడు జైలు నుండి రెండు సార్లు తప్పించుకున్నాడు. తన చేతిలో కారుంటే, ప్రపంచంలోని ఏ శక్తీ తనను బంధించలేదని ఇతడు సవాల్ చేస్తుండేవాడు. ఇతడు మొదట్లో సాధారణమైన నేరస్తుడిగా ఉండేవాడు. జైల్లో ఇతడికి హంతకులతో పరిచయం ఏర్పడింది. దాంతో అతడికి హత్యచేసి చూద్దామనిపించింది. మొదటి హత్యలో అతడు ఎంతో థ్రిల్‌ను, సంతృప్తిని అనుభవించాడు. అప్పటి నుండి అతడు అపహరణలు, మానభంగాలతో పాటు హత్యలు కూడా చెయ్యటం మొదలు పెట్టాడు. గీతను, సంజయ్‌ను చంపిన తరువాత 'బిల్లా' బొంబేకు పారిపోయి ఉంటాడని భావించి పోలీసులు బొంబే పోలీసులను ఎలర్టు చేసారు. అతడి వందలాది ఫోటోలు అన్ని ముఖ్యమైన చోట్ల ప్రదర్శించబడ్డాయి.

*అగస్టు 31, 1978.*

అజాద్‌పూర్ సమీపంలోని మజ్లిస్ పార్కు వద్ద గురునానక్ వీధి నెం. 10లో పోలీసులకు ఆకుపచ్చ, పసుపు రంగు కలిసి ఉన్న కారు కనిపించింది. దాని నెంబరు డి.హెచ్.డి. 7034.

"ఈ కారులోంచి దిగిన వ్యక్తులను ఎవరన్నా చూశారా?" చుట్టుపక్కల నివసించే వ్యక్తులను ప్రశ్నించారు పోలీసులు.



## ఎంత వినయం?

శివాజీ కుమారుడు ప్రభు నటించిన 'చిన్నతంబి' చిత్రం తమిళనాడులో విజయ ఢంకా మ్రోగిస్తోందింకా. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ విషయాన్ని ప్రస్తావించగా— నమ్రాళ్ళ విషయం ఏముంది గాని మహానటులయిన యం.జి. రామచంద్రన్, శివాజీల ముందు నేనెంత? చిన్నతంబి చిత్రం రికార్డుల్ని, రేపు ఇంకో చిత్రం అధిగమించవచ్చు. యం.జి. ఆర్., శివాజీల వలె ప్రేక్షకుల హృదయాల్లో చిరకాలం నిలిచిపోగలిగిన వాడే అసలైన నటుడు అన్నాడు.


"నల్ల పాంటు, తెల్ల బుష్ షర్టు వేసుకున్న వ్యక్తి ఇందులోంచి దిగటం చూశాను సార్! అతడి చేతిలో ఒక నల్ల బాగ్ ఉంది" ఒకతను చెప్పాడు.

ఫోరెన్సిక్ నిపుణులు వేలిముద్రలు, రక్తపు మరకల కోసం కారును క్షుణ్ణంగా పరీక్షించటం మొదలుపెట్టారు. కారు వెనక సీటు కింద ఒక్కొక్క నెంబరు రెండేసి చొప్పున నాలుగు నెంబరు ప్లేట్లున్నాయి. ఒక నల్ల బాగ్‌లో ఒక వారల చాక్కు, కుక్క గొలుసు, కొన్ని హాకిన్స్ బ్లేడ్లు కనిపించాయి. కారు లోపల శుభ్రంగా కడిగేసి ఉంది. కారు ఎడమ వైపు లైటు పగిలిపోయి, ఏరియల్ విరిగిపోయి ఉంది. అద్దాల మీద స్పష్టమైన వేలిముద్రలు లభించాయి. ఈ కారు అగస్టు *23*న, అశోకా హోటల్ నుండి దొంగిలించ బడినట్లుగా తేలింది. ఈ హత్యల వెనక 'బిల్లా' ఉన్నట్లుగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఇతడి సహచరుడి పేరు 'రంగా'. 'బిల్లా' చాందినీ చౌక్ నుండి కొన్ని కత్తులను, వాకింగ్ స్టిక్‌లో దాచబడే 'గుప్త' అనే కత్తులను కొన్నట్లుగా తెలుసుకున్నారు. అతడి దగ్గర రెండు టాయ్ పిస్టల్సు కూడా ఉన్నాయి. సెప్టెంబరు రెండవ తేదీన పోలీసులు 'బిల్లా' ఫోటోలను అన్ని ముఖ్య పత్రికల్లో ప్రకటించారు. బిల్లా అరెస్టుకు తోడ్పడిన వారికి బొంబే పోలీసులు ఐదు వేల రూపాయలు, ఢిల్లీ పోలీసులు ఇరవై వేల రూపాయలు బహుమతులుగా ప్రకటించారు. ఇండియన్ నేవీ, ఢిల్లీ రోటరీ క్లబ్బులు కూడా బహుమతులు ప్రకటించాయి.

*డిసెంబరు 9వ తేదీ.*

పాత ఢిల్లీ స్టేషన్‌లో 'కల్కా మెయిల్' ఆగి వుంది. ఇద్దరు వ్యక్తులు హడావిడిగా ఒక కంపార్టుమెంటులో ప్రవేశించారు. అది ఆర్మీ వారి కోసం రిజర్వు చేయబడింది.

"భాయ్ సాబ్! ఇది ఆర్మీకి రిజర్వు చెయ్యబడ్డ బోగీ. మీరిందులో ఎక్క కూడదు" ఒక జవాన్ వారిని వాదించాడు.



"మేము కూడా ఆర్మీలోనే పని చేస్తున్నాం. ఇందులో ప్రయాణం చెయ్యటానికి మీకెంత హక్కుందో మాక్కూడా అంతే హక్కు ఉంది" పొగరుగా సమాధాన మిచ్చాడు ఒక వ్యక్తి.


"అయితే ఐడెంటిటీ కార్డు చూపించండి" మరో జవాన్ డిమాండ్ చేసాడు. కాని వాళ్ళ దగ్గర ఐడెంటిటీ కార్డు లేవు. దాంతో వాళ్ళు జవాన్లతో ఘర్షణకు దిగారు. నాయక్ బి. గాంధీ, సిపాయ్ ఎ.వి. షెట్టి, గన్నర్ గోకుల్ సింగ్, లాన్స్ నాయక్ గురుతేజ్ సింగ్‌లు ఆ ఇద్దరు వ్యక్తులను పట్టుకొని రైల్వే పోలీసులకప్పగించారు. వాళ్ళ పోలికలను బట్టి చూస్తే వాళ్ళే బిల్లా, రంగా కావచ్చునని రైల్వే పోలీసులకు అనుమానం కలిగింది. వెంటనే క్రైమ్ బ్రాంచికి వార్త వెళ్ళింది. వాళ్ళు వచ్చి సోదా జరిపినప్పుడు రక్తపు మరకలున్న ఒక కత్తి రంగా దగ్గర దొరికింది. గీత, సంజయ్‌లను చంపిన తరువాత బిల్లా, రంగా ఒక పెట్రోలు బంకుకు వెళ్ళి రక్తం మరకలు పొయ్యేట్లుగా కారును పూర్తిగా వాష్ చేయించారు. తరువాత కారు నెంబరు ప్లేటు మార్చి, లోహియా హాస్పిటల్‌కు వెళ్ళారు. సంజయ్‌తో జరిగిన పోరాటంలో తనకు తల మీద తగిలిన గాయానికి బిల్లా అక్కడ కుట్లు వేయించుకున్నాడు. హాస్పిటల్ నుండి వాళ్ళు మజ్లిస్ పార్కుకు వెళ్ళి తాము అద్దెకు తీసుకున్న గదిలో ఉండిపోయారు. బిల్లా బాంబే వెళ్ళిన తరువాత, రంగా కారును పదవ నెంబరు వీధిలో ఆగస్టు 31వ తేదీన వదిలేసాడు. పోలీసులు నేరస్తులను వాళ్ళు సంచరించిన అన్ని ప్రదేశాలకు తీసుకెళ్ళి అక్కడ సాక్షులచే ఐడెంటిఫికేషన్ చేయించారు. బాంబేలో చేసిన మరో మూడు హత్యలను బిల్లా ఒప్పుకున్నాడు. పోలీసులు సేకరించిన సాక్ష్యాలాధారంగా ఢిల్లీ కోర్టు బిల్లా, రంగాలకు మరణశిక్ష విధించింది. హైకోర్టు, సుప్రీంకోర్టు వారి అప్పీళ్ళను తిరస్కరించాయి. ప్రెసిడెంటు వారి మెర్సీపిటీషన్‌ను ఆమోదించలేదు. అయితే చాలా మంది ప్రజలు పోలీసుల వాదనను నమ్మలేదు. నిజమైన నేరస్థులను పట్టుకోలేక, పోలీసులు ఈ కేసులో బిల్లాను ఇరికించారని అభిప్రాయపడ్డారు. బిల్లా గతంలో ఇటువంటి నేరాలు చేసినప్పటికీ, ఈ నేరంలో కూడా అతడే ఉన్నాడని ఎందుకనుకోవాలని వారి వాదన. పోలీసుల థియరీలో ఎన్నో లోపాలున్నాయి. 'ఒక్క కత్తిపోటుతో ఎటువంటి వారినైనా చంపగల బిల్లా' గీత, సంజయ్‌లను అన్నిసార్లు కత్తితో ఎందుకు పొడవాల్సి వచ్చింది' సాధారణంగా బిల్లా తనకు చిక్కిన ఆడవాళ్ళను రేప్ చెయ్యకుండా వదలడు. గీత రేప్ చెయ్యబడలేదు. అలాగే బిల్లా– కారు లోపల వాళ్ళు తప్పించుకు పోకుండా ఉండటానికి, లోపలవైపు హాండిల్స్ తీసేస్తాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న కారులో హాండిల్స్ మామూలుగానే ఉన్నాయి. వీటన్నిటి మూలంగా ప్రజలు ఈ హత్యలను ఎవరో కొత్త వ్యక్తి చేసుంటాడని నమ్మారు. తనను ఉరితియ్యటానికి ముందు ఢిల్లీలోని ఒక ప్రముఖ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిల్లా– తాను గీత, సంజయ్‌లను చంపలేదని చెప్పాడు. పలుకుబడి గల ఒక వ్యక్తి తననీ కేసులో ఇరికించాడని, తనకు మరణశిక్ష విధించబడినప్పుడు ఆ వ్యక్తి కోర్టు రూములోనే ఉన్నాడని చెప్పాడు.



## శ్రీరాముడికి నిద్రలేదు

శ్రీరాముడి పాత్రధారి అరుణ్ గోవిల్‌కి ఈ మధ్య నిద్ర కరువయ్యింది. ఈయన తీసిన 26 ఎపిసోడ్స్ 'మషాల్' అనే సీరియల్‌కి దూరదర్శన్ ఇంకా టెలికాస్ట్ డేటివ్వ లేదు. ఈ సీరియల్ కన్నా ముందు రెండు సీరియల్సున్నాయి క్యూలో. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే 1992 వ సంవత్సరం మధ్య వరకు టెలికాస్ట్ డేటు దొరకట్టు లేదు. ఈయన ప్రధాన పాత్ర ధరించిన 'ఫూల్ వంతి', 'విద్యావతి' సీరియల్స్ కూడా 1992 వరకు ప్రేక్షకుల మొహాలు చూసే భాగ్యానికి నోచుకోవడం లేదట.


రు. 1,50,000ల బహుమతులు గెలుపొందండి ఎంట్రీఫీజులేదు



| | | |
|---|---|---|
| 17 | 16 | 21 |
| 22 | 18 | 14 |
| 15 | 20 | 19 |

మొదటి బహుమతి: బజాజ్ స్కూటర్ లేక వి.సి.ఆర్.
కన్సోలేషన్ ప్రైజ్: కలర్ టి.వి. రు. 800 లకే లేక జపాన్ మోడల్
నేషనల్ టూ–ఇన్–వన్ రు. 500 లకే లైన్‌లింక్ పద్ధతి ద్వారా.

| | | |
|---|---|---|
| | | 22 |
| | 19 | |
| 16 | | |

పోస్టుకార్డు మీద పైన చూపించిన విధంగా తొమ్మిది చదరపు గళ్ళు తయారుచేయండి. ఎటుకూడినా 57 వచ్చేలా 15 నుంచి 23 అంకెలు ఉపయోగించండి. ఒక అంకెను ఒకేసారి ఉపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ పోస్ట్‌ద్వారా 10 రోజులలో పంపండి. మొదటి ఇరవై ఎంట్రీలకు ఫోటోగ్రాఫిక్ కెమేరా ఫ్రీ.

NATIONAL AGENCIES (WP-72) Post Box No. 4926, S.J.Encl. New Delhi - 110 029


## స్పూన్

"తూర్పు దిక్కు ఎటు వైపు?" అడిగింది టీచర్.

"తెలీదు... టీచర్..." చెప్పాడు పింకీ.

"నువ్వు ఏ చేత్తో అన్నం తింటావో చెప్పు..." వివరించి చెబుదామన్న వుద్దేశ్యంతో మళ్ళీ అడిగింది టీచర్..

"స్పూన్‌తో తింటాను టీచర్" అమాయకంగా చెప్పాడు పింకీ.

— బి. వెంకటేశ్వరరావు.